# నిజమాడితే నిష్ఠూరం

మున్సిపల్ గడియారం పదకొండు కొట్టింది. ఇక లాభం లేదనుకున్నాడు మూర్తి. మళ్ళీ ఆ రోజుకూడా తను ఆఫీసుకు లేటే.

"ఏమయ్యా, మూర్తీ! ఇలా ప్రతి రోజూ లేటుగా వస్తే ఎలాగ?" అడగనే అడిగాడు హెడ్డు గుమాస్తా.

ఏం సమాధానం చెప్పగలడు? నిన్నమొన్నటి దాకా స్కూలుకెళుతున్న మూర్తి, స్కూలు ఫైనలు పరీక్ష రాయగానే టెంపరరీగా వేసంకాలం సెలవల్లో ఒక గుమాస్తాగిరీలో చేరక తప్పింది గాదు. ఏదో తండ్రికి కాస్త సహాయం. చన్నీళ్ళకు వేణ్ణీళ్ళంటారే—అలాగ.

"అదేమిటండీ మరీను. అప్పుడే పనేమిటి" అని తల్లి 'ప్రొటెస్టు' చేస్తే—

"మహాలావు ఉద్యోగం చేసి ఒళ్ళు విరగ్గొట్టుకుంటున్నట్టు మాట్లాడతావేం. కాలేజీలు తెరిచేలోగా ఊరికే తిరిగే బదులు అక్కడికి వెళ్ళి కూచుంటాడు. ఏదో రెండు నెలలఖాళీటం. అంతమాత్రానికే అరిగి పోడులే నీ కొడుకు" అంటూ రుసరుసలాడారు తండ్రి రమణయ్యగారు. మూర్తికి గుమాస్తా ఉద్యోగం తప్పలేదు.

కాని ఈ ఆఫీసులకి ఇంత కరెక్టుగా టైముకి వెళ్ళాలని ఇప్పటికి గాని తెలిసి రాలేదు. స్కూలుకైతే హాయిగా ఇష్టమొచ్చినప్పుడు వెళ్ళొచ్చు. మొదటి పీరియడు తెలుగైతే మరీ మంచిది. అలా పెద్ద బజారు మీదుగా సినిమా హాల్లన్నీ చూసుకుంటూ వెళ్ళేవాడు. అలాంటి మూర్తికి ఈ ఆఫీసు "పంక్చువాలిటీ" ప్రాణ సంకటమైంది.

"దోవలో పనుండి కొంచెం ఆలస్యమైందండీ" అని నసిగాడు. నిజంగానే దోవలో ఆలస్యమైంది. హార్మోనియం పెట్టిమీద హాయిగా సినిమాపాటలు పాడుతున్న ఒక బిచ్చగాడి శ్రావ్యగానానికిముగ్ధుడై గుంపులో అలానే నిలబడిపోయి టైమైనదే తెలియలేదు. కాని అలా అని చెప్తే ఎవ్వరూ ఒప్పుకోరని మూర్తికి స్కూలులోనే తెలిసొచ్చింది.

హెడ్ క్లార్కు ఏదో నసిగాడు.

రాత్రి భోజనాల దగ్గర తండ్రి రమణయ్య అంటీ అంటనట్టుగా అంటించారు.

"వాడికి పెందరాళే అన్నం పెట్టి పంపించరాదూ. రోజూ ఆఫీసుకి ఆలస్యంగా వెళుతున్నాట్ట" అని భార్యకి సలహాఇచ్చారు.

కాని అనటం తననే అని మూర్తికి బాగా తెలుసు.

"పదింటికల్లా బయలుదేరుతాడే మరి. ఎందు కాలస్యమవుతోందిరా" అడగనే అడిగింది అమ్మ.

ఏం చెబుతాడు. పాటలు వినటంలో టైమైందని చెపుతాడా, మ్యాజిక్ చూడటంలో ఆలస్యమైందని చెబుతాడా, లేక ఫ్రండ్సుతో బాతాఖానీ వల్లనని చెబుతాడా?

కిక్కురుమనకుండా అన్నం కలుపుతున్నాడు మూర్తి.

"ఒరేయ్! ఇప్పటికే నాలుగైదు సార్లు లేటైనావుట. మీ ఆఫీసరు మహా 'స్ట్రిక్ట్'ట. హెడ్ క్లార్కు సాయంత్రం కనిపించి చెప్పాడు. కాస్త జాగ్రత్తగా ఉండు" కోపంగా అనకపోయినా మూర్తికి తెలుసు

## "వేటు"

తనవల్ల తండ్రికి చికాకు కలుగుతోందని, ఆక్షణంలోనే నిశ్చయించుకున్నాడు—ఇక ఒక్క నిముషంకూడా ఆఫీసుకి లేటు కాకూడదని.

మర్నాడు తొమ్మిదిన్నరకల్లా కంచంలో అన్నంపెట్టింది అమ్మ. పదికొట్టేసరికి వీధి మలుపుతిరిగాడు. పెద్ద బజారు మీదుగా వెళ్ళకూడదని, చెరువు గట్టు మీదుగా అడ్డంపడ్డాడు. ఎంత మెల్లిగా నడిచినా అర గంటకంటె ఎక్కువ పట్టదు. దోవలో నిలబడి చూడటానికి ఎటువంటి ఆకర్షణలూ లేవు—చెరువులో గుడ్డలుతికే సుందరాంగులు తప్ప అంతవరకూ ఇంకా రాలేదు మూర్తి.

ఎండ కొంచెం తీవ్రంగానే ఉందిగాని హాయిగా చల్లగాలి, చెరువు మీద నుంచి వస్తోంది. ఎండే తెలియలేదు. చకచకా నడుస్తున్నాడు మూర్తి.

"అయ్యో! అయ్యో!" అని ఒక్క పెట్టున ఘోష వినిపించింది. "ఓ నాయనో" అని గుండెచీల్చుకు పోయేటట్లు ఒక్క అరుపు వినిపించింది. మూర్తికి కాళ్ళు ఆగిపోయినై. అటుచూశాడు. చెరువులో మోకాళ్ళలోతు నీళ్ళల్లోనుంచుని గుడ్డలుతికే చాకలి వాళ్ళు గోలపెడుతున్నారు. అందరూ ఆడవాళ్ళే. ఏదో ఆపదవచ్చిందని పరుగు మీద చెరువుగట్టు దిగాడు.

"ఏమిటి? ఏమిటి?" అన్నాడు.

చెరువు మధ్యలో బుడ బుడ బుడగలొస్తున్నచోటుని చూపించుతూ—

"మా అబ్బాయి బాబూ. నీకు పుణ్యముంటుంది, నీకడుపున పుడతా, రచ్చించుబాబూ" అని గుండెలు తెరుక్కపోయ్యేటట్లు కాళ్ళమీద పడింది పిల్లాడి తల్లి. వయస్సు పదహారేళ్ళే అయినా మూర్తిది భారీ విగ్రహం. వెంటనే చొక్కా విప్పాడు ఒక్క దూకులో చెరువులో బుడుంగున మునిగి పొయ్యాడు. రెండవక్షణంలో కుర్రాడి పక్కన తేలాడు. మూడోక్షణంలో ఒడ్డుకి పిల్లాడితో సహా చేరాడు. అందరూ ముట్టుముటారు. ఇంతలో కొంత మంది మగవాళ్లు కూడా చేరారు. అంతే మరోక్షణానికి మైకం వచ్చినట్లయింది. అట్లానే ఒరిగి పొయ్యాడు చెరువు గట్టుమీద.

కళ్ళు తెరిచేసరికి మూర్తి అమాంతం హీరో ఐకూర్చున్నాడు. చాకలి వెంకాయ్ కుర్రాడి తండ్రి, ముఖంలో కేవలం భక్తి ఉట్టి బడుతోంది. ముంతెడు మజ్జిగ అందించాడు. ఒక్క గుక్కలో ముంతెడు ఖాళీ చేసివేశాడు మూర్తి. చుట్టూ జనం. ఆడవాళ్లూ, మగవాళ్లూ, తన్ను ఒక వింత జంతువుని చూసినట్లు చూస్తున్నారు.

"ఎవరబ్బాయి" అన్నారు ఎవరో.

"ఏ మోనమ్మ దేముడల్లే వచ్చాడు" స్వరంలో ఉన్న కృతజ్ఞతకు మురిసి పొయ్యాడు.

కాని మరుక్షణం ఆఫీసులో హెడ్ క్లార్కు జ్ఞాపకానికి వచ్చాడు. గబగబా లేచి గుడ్డలు వేసుకున్నాడు.

"నేవస్తా నాకు టైమైంది" అని మాత్రం అని అందరిదగ్గరా సెలవుతీసుకుని గబగబా బయలుదేరాడు. చెరువుగట్టు దిగంగానే

(56-వ పేజీ చూడండి)

విరామసమయంలో ఉత్తరాల స్నేహం

మీరు కోరిన ప్రదేశంలో-మీ అభిరుచికి తగిన మిత్రులు లభించి, నిత్యం ఉత్తరాలద్వారా మీకు ఉత్సాహానందాలూ; విజ్ఞాన వివేకాలూ కలిగి-సత్కాలక్షేపం, సంస్కరణ, సహకారం. వ్యాపారం వివాహాలు, ఉద్యోగాలు, ఆశయసాధన-ఇంకా అనేక విషయాలలో ప్రయోజనాలు పొందుతారు: పూర్తివివరాలకు స్టాంప్డ్‌కవరు జతపర్చివ్రాయండి: "స్నేహలత" - పాలకొల్లు - ప. గో. జిల్లా.

# గృహ వైద్యం

(38-వ పేజీ తరువాయి)


తెచ్చిపెట్టుకుని రాత్రి పుల్ల మజ్జిగలో నానేసి మర్నాడు పొద్దున్నే బాగా నూరు కాని బిడ్డ వంటికి పట్టించి, ఓ అరగంటవుంచి, తలస్నానం చేయించాలి. ఇది రాసినప్పుడు బిడ్డలు చేతులు నోట పెట్టకుండా చూచు కోవాలి. నీరుడు గింజలు బిడ్డలకు అందకుండా దాచిపెట్టుకోవాలి. అలా 3 నాలుగు రోజులు రాసేసరికి నయం కనపడవచ్చు. అలా ఆముదం రాసి స్నానం చేయించిన వెంటనే తుడిచేసి చాయపసుపు అద్దెయ్యాలి.

ఇది చిడుము గజ్జికికూడా పనికొస్తుంది. ఇంక కొంచెం ఓర్చుకోగల పెద్దవారైతే పచ్చడి మూర్తుండ ఆకుతీసుకుని కొస్త పసుపు పుప్పు కలిపి నూరి రాసుకుంటే కొద్దిగా మండినా, మూడుపూటల్లో మాడిపోతుంది.

గజ్జికురుపులు:—ఇవి పెట్టే బాధ ఇంతా అంతా కాదు. పిల్లలైనా పెద్దలైనా ఇది భరించడం చాలా కష్టం. చీముతో కూడి చితకని గజ్జి పొక్కులకు సున్నం ఆముదం కలిపి పెడుతే తత్క్షణం చితికి సలుపు తగ్గుతాయి. వెలిమిడి కచిక (అనగా పిడక కాల్చిన కచిక) ఆముదంలో కలిపి రాయచ్చు. దీనికి కూడా తగ్గుతాయి. మైలుతుత్తం తెచ్చి, మంచి గంధం అరగతీసి రెండూ కలిపి కొద్ది నూనె వేసి రాస్తే గజ్జి మాడిపోతుంది. కాని కొస్త మంట పెడుతుంది. హారతికర్పూరం మంచిగంధం కలిపి వేసినా చల్లగా వుంటుంది. పాలసుగంధి, తుంగముస్తల అనగా గరికగడ్డి అడుగుభాగాన్ని చిన్న కాయలాంటివి వుంటాయి. ఆ రెండూ నూరి కొబ్బరినూనెలో కలపి రాయచ్చు. అలా రాసినా నయం కనుపిస్తుంది.

రక్తం గడ్డలు వీటినే శగడ్డలు అంటారు. ఇవి సాధారణంగా వేసవి కాలంలో వస్తాయి. ఈ గడ్డ ఎదిగేవరకు పిండి కట్టు కట్టి ఎదిగేక, రణపాలాకు అని ఉంటుంది (దళసరిగా చుట్టూ వంకులు వంకులా వుంటుంది) అది తెచ్చి వెచ్చచేసి కడితే తగ్గుతుంది.

ఈ ఆకులందరకు దొరకదు. సీమగొబ్బి గింజలు తెచ్చి మజ్జిగలో నానవేసి నూరి కట్టినా కురుపు చితికిపోతుంది. తెలకపిండి కూడా నానేసి కట్టచ్చు. చితికిన తర్వాత చీము పోయే వరకు తిరిగి పిండికట్టే కట్టాలి. ★




స్టాకిస్టులు
కె. ఆర్. ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.

### సవరణ

12-6-57 తేదీ సంచికలో "కాల్టెక్స్ పెట్రోలు కర్మాగారం" అనే వ్యాసంలో "ఈ కంపెనీకి భారతదేశంలో వరకే రెండు నూనె శుద్ధి కర్మాగరాలున్నాయి" అని పొరపాటు పడింది. కాల్టెక్స్ కంపెనీకి భారతదేశంలో నూనె శుద్ధి కర్మాగారం ఉన్నదనీ, ఇప్పుడు విశాఖపట్టణం వద్ద నిర్మాణంలో ఉందనీ గ్రహించ ప్రార్థన.

# తలుపు పిలుపులు

(41-వ పేజీ తరువాయి)

ఈశ్వ: నేను నెచ్చెలిని కాను, పశుపతినే (ప్రమథ గణాయులకుపతి)

పా: నీకు కొమ్ములు లేవే (పశుపతి-పశువులకు పతి: ఆబోతు)

ఈ: సుందరీ! నేను స్థాణువును (అచంచలుడు)

పా: చెట్టు మాట్లాడదే (స్థాణువు-చెట్టు ఇదీ కదలదు)

ఈ: (విసుగెత్తిపోయి) నేను శివాభర్తనే (శివా-పార్వతి)

పా: అయితే అడవికి పో (శివా-ఆడు నక్క)

సరే అంతటితో ఆయన నోరు మూతపడ్డది-సర్వజ్ఞుడు గూడా సరస సంభాషణలో ఓడిపోయినాడు. తలుపు పిలుపుల్లో అనేక తలపులు సంభవిస్తవి: ★

# నిజమాడితే నిష్ఠూరం

(27-వ పేజీ తరువాయి)

పరుగులంకించుకున్నాడు.

హెడ్ క్లార్కు తలమీద గోడగడియారం పన్నెండుకీ పదినిముషాలు తక్కువ చూపుతోంది. రొప్పుతూ రోజుతూ అటెండెన్సు రిజిస్టర్‌లో సంతకం పెట్టపొయ్యాడు.

హెడ్ క్లార్కు ముఖం జేవురించి ఉంది దృష్టి నిశితంగా ఉంది. ఒక్కసారి హెడ్ క్లార్కు ముఖం చూశాడు. లాభం లేదనుకున్నాడు. ఏం చెప్పినా ఎవ్వరూ నమ్మరు.

"ఆలస్యమైందండీ కారణం ఏమీ లేదు. నాతప్పే. రేపటినుంచి తప్పకుండా టైము వస్తాను" ప్రాధేయ పూర్వకంగా చెప్పాడు మూర్తి.

"అలా ధోవకురా. ఇంకో బడిపిల్లాడి మల్లే రోజుకో సాకు కల్పించటంవల్ల ఏం లాభం లేదు. రేపట్నుంచైనా సరీగ్గా" అన్నాడు హెడ్ క్లార్కు.

ప్రపంచానుభవంలో ప్రథమ సోపానమెక్కాడు మూర్తి.





## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన చర్యనుగురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామా యున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును. నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశమగనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపుడు చేయడమగును. వివరములు మా పూచీ పైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించిచూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.


**Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad.**